వరి అవశేషాలు దగ్ధం చేస్తే అనర్థం

పంటల అవశేషాలను దగ్ధం చేస్తున్న రైతులతో మంటలు ఆర్పిస్తున్న డీఏవో, ఏడీఏ, ఏవో

కూసుమంచి, నవంబర్ 19: మండలంలోని కిష్టాపురం, కూసుమంచి, జుర్రులోరావుపేట, జక్కేపల్లి, నేలపట్ల గ్రామాల్లో జిల్లా వ్యవసాయశాఖ అధికారి పుల్లయ్య మంగళవారం పర్యటించి ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. స్థానిక రైతు వేదికలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతులకు అధిక ధరలకు అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వరి పొలాలు కోసిన తరువాత వాటిని దగ్ధం చేస్తుండడం వల్ల మిత్ర పురుగులు చనిపోవటమే కాకుండా, భూసారాన్ని కోల్పోతుందని, రైతులు కాల్చవద్దని కోరారు. వరి కోతల తరువాత అవశేషాలపై ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉద్యానవన అధికారి మధుసూదన్, ఏడీఏ సరిత, ఏవోలు వాణి, రాధ, అరుణ, ఉద్యాన అధికారి అపర్ణ, ఏఈవోలు పాల్గొన్నారు.

రైతు నేస్తంలో మంత్రి తుమ్మల ముఖాముఖి

రైతు నేస్తంలో భాగంగా వ్యయసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం రైతులలో వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖాముఖి మాట్లాడారు. కూసుమంచి రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో రైతులు పండించిన ధాన్యం అమ్మకాలు కొనుగోళ్లతో పాటు కొనుగోలు కేంద్రాలపై ఆరా తీశారు. పత్తి కొనుగోళ్లపై అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలల్లో ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన

మాట్లాడుతున్న మధిర పట్టణ ఎస్సై సంధ్య

మధిర, నవంబర్ 19: పట్టణంలోని ఎస్సీకాలనీ స్కూల్‌లో ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర పట్టణ ఎస్సై సంధ్య మాట్లాడుతూ ర్యాగింగ్ కేవలం వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా విద్యావ్యవస్థపై ప్రభావం చూపుతుందన్నారు. ర్యాగింగ్ చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ర్యాగింగ్‌కు గురైనప్పుడు వెంటనే ప్రిన్సిపాల్, యాంటీర్యాగింగ్ కమిటీలకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీస్ హెల్ప్‌లైన్, మహిళా హెల్ప్‌లైన్ నెంబర్లను ఉపయోగించాలన్నారు. ర్యాగింగ్ నిర్మూలనలో అందరి సహకారం అవసరమని, విద్యార్థులు ఒకరిపై మరొకరు స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం, హెడ్‌కానిస్టేబుల్ ప్రకాశ్‌రావు, హెడ్‌కానిస్టేబుల్ రవీందర్‌రెడ్డి, కానిస్టేబుల్ కృష్ణ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేషనల్ ఇంటిగ్రేషన్ డే

విద్యార్థులకు బహుమతులు అందజేసిన లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

ఖమ్మం సిటీ, నవంబర్ 19: దివంగత ప్రధానులు నెహ్రూ, ఇందిరాగాంధీతో పాటు మౌలానా అబుల్ కలాం జయంతి సందర్భంగా ఖమ్మం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నేషనల్ ఇంటిగ్రేషన్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మంకమాన్‌బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఎలక్షన్ కాంపిటీషన్స్ జరిపించారు. అనంతరం విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఖమ్మం లయన్స్‌క్లబ్ బాధ్యులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, గెల్లా శ్రీరాం, డాక్టర్ డీపీసీ రావు, విశ్వేశ్వరరావు, దుర్గానాగేశ్వరరావు, వెంకయ్య, డాక్టర్ ఖలీల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజాలక్ష్మి పాల్గొన్నారు.

కుటుంబసర్వేను పరిశీలించిన తహసీల్దార్

బోనకల్లు, నవంబర్ 19: మండలంలోని చిరునోముల, చొప్పకట్లపాలెం గ్రామాల్లో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబసర్వేను తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ మంగళవారం పరిశీలించారు. ఇంటింటా సర్వే వివరాలను ఎన్యుమనేటర్లను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ యజమానులు ఇచ్చిన సమాచారం మేరకు మాత్రమే సర్వేలో పొందుపరచాలని, ఇచ్చిన సమాచారాన్ని కూడా గోప్యంగా ఉంచాలని సూచించారు.

'వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలి'

మామిళ్లగూడెం, నవంబర్ 19: వయసు పైబడిన వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని పూర్వ విఆర్ఏల సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో మంగళవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కలిసి వినతిపత్రం అందించారు. నాయకులు చల్లా లింగరాజు, నాయకులు చిర్రా నాగేశ్వరరావు, ఇబ్రహీం, నాగుల్ మీరా, యాకూబ్, వెంకన్న, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
Bank of Maharashtra
एक परिवार एक बैंक
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
Z.O: ఇం.నెం. 4-3-448 నుండి 460 & 465 నుండి 468, 1వ అంతస్తు, వినూత్న ఫిట్నెస్ మెజస్టీ, గోపాల్ బాగ్ బ్యాంక్ వీధి సమీపాన, కోఠి, హైదరాబాద్.
ప్రధాన కార్యాలయం: లోక్‌మంగల్, 1501, శివాజీనగర్, పూణె-5.

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) (స్థిరాస్తుల కొరకు) సెక్షన్ 13(4) క్రింద

దిగువ సంతకందారు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత **శ్రీ తేజావత్ పంతులుకు 13-08-2024 తేదినాటి డిమాండ్ నోటీసు** జారీ చేసి నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 24,75,301/- (ఇరవై నాలుగు లక్షల డెబ్బై ఐదు వేల మూడు వందల ఒక్క రూపాయలు మాత్రమే) ప్లస్ లెక్కించని వడ్డీ రూ. 83,188.41 (ఎనబై మూడు వేల ఒక వంద ఎనబై ఎనిమిది రూపాయల నలభై ఒక్క పైసలు మాత్రమే)** మరియు ఇతర ఖర్చులు మరియు వ్యయాలతో సహా డిఫాల్ట్ తేదీ నుండి దానిపై 14.30% వంతున (2% అపరాధ వడ్డీ కలిపి) వడ్డీని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.
రుణగ్రహీతలు సదరు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **18-11-2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు పైన తెలిపిన సదరు మొత్తం కొరకు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
బ్యాంకుకు తనఖాపెట్టబడిన మరియు బ్యాంకు స్వాధీనం చేసుకున్న ఆస్తుల వివరాలు:
ఆస్తి వివరాలు: CERSAI అసెట్ ID: 200057209748
శ్రీ తేజావత్ పంతులు పేరున కలిగి ఉండి, ఖమ్మం జిల్లా, కుసుమంచి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, 444-13 చ.మీటర్లకు సమానమైన 531.18 చ.గజాల విస్తీర్ణం (గ్రౌండ్ ఫ్లోర్ కలిగిన) ఆర్‌సిసి 865.44 చ.అ. ప్లింత్ ఏరియాతో, తెలంగాణ-507 318, ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం, పోస్ట్ ఆఫీస్ ఎదురుగా, వైరా రోడ్, శాంతి కాంప్లెక్స్, వి వెంకటయపాలెం రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం. 236/ఎ మరియు 238, ఇం.నెం. 2-5పై ఈక్విటబుల్ తనఖా, **సరిహద్దులు: ఉత్తరం:** బానోత్ సీత ఇల్లు మరియు ఇతరుల భూమి, **దక్షిణం:** 100' వెడల్పు R&B రోడ్ ఖమ్మం నుండి వైరా వరకు, **తూర్పు:** గుగులోత్ గోపాల్ ఇల్లు, 12' వెడల్పు జిపి రోడ్ * బానోత్ వెంకటేశ్వర్లు ఇల్లు, **పడమర:** తేజావత్ సింగ్ ఇల్లు ఇం.నెం. 2-5 పార్ట్.
ప్రదేశం: ఖమ్మం, **సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,**
తేది: 18-11-2024. **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర.**

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి: ఆర్డీవో

మధిర రూరల్: ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ రహమాన్, ఎర్రుపాలెం: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం, పెనుబల్లి: తేమశాతాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

మధిర రూరల్, నవంబర్ 19: రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో వేగాన్ని పెంచాలని ఆర్‌డీవో జీ నర్సింహారావు ఆదేశించారు. మంగళవారం మండలంలోని వంగవీడు, సిరిపురం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాతను సందర్శించి రైతులను కొనుగోళ్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిరిపురం గ్రామంలో సామాజిక సమగ్ర కుటుంబ సర్వేను తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆర్ఐ భానుప్రసాద్, మురళీ, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సందర్శించిన వైరా ఏసీపీ

మధిర రూరల్, నవంబర్ 19: మండలంలోని ఖమ్మంపాడు, ఇల్లూరు గ్రామాల్లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వైరా ఏసీపీ రహమాన్ మంగళవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఇల్లూరు, రాయపట్నం, మహదేవపురం గ్రామాల నుంచి వచ్చిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని, ఆంధ్ర బోర్డర్ నుంచి వచ్చే ధాన్యాన్ని కొనుగోలు చేయవద్దని సొసైటీ సెక్రటరీ ఎర్రం శ్రీనివాస్‌రెడ్డికి సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాంబాబు, మధిర టౌన్ ఎస్సై సంధ్య, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

తాళ్ల పెంట కేంద్రాన్ని సందర్శించిన తహసీల్దార్

పెనుబల్లి, నవంబర్ 19: మండలంలోని తాళ్లపెంట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ గంటా ప్రతాప్, ఏవో ప్రసాదరాజు మంగళవారం సందర్శించారు. తాళ్లపంట ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం కాటాలు వేయడంలో అలసత్వం వహిస్తున్నారని ఆర్డీవో రాజేంద్రగౌడ్ దృష్టికి రైతులు తీసుకెళ్లారు. స్పందించిన ఆర్డీవో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తేమ శాతాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించడంతో తహసీల్దార్, ఏవో వెళ్లి తేమశాతాన్ని పరిశీలించారు. ప్రతిరోజు ఎప్పటికప్పుడు తేమశాతం పరిశీలించాలని, పరిశీలించిన ధాన్యాన్ని వెంటనే లారీలు మిల్లర్లకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. మిల్లులు యాజమాన్యం స్పందించడం లేదని నిర్వాహకుడు వెంకటరెడ్డి తహసీల్దార్‌కు తెలపడంతో వెంటనే జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. రైతులను ఎవరిని ఇబ్బంది పెట్టోద్దని, ఎటువంటి తారతమ్య బేదాలు చూడకుండా తేమశాతం వచ్చిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా చూడాలని తహసీల్దార్ ఆదేశించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఎర్రుపాలెం, నవంబర్ 19: మండలంలోని మామునూరు గ్రామంలో ఐకేపీ ఇందిరాక్రాంతి పథకం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం వెంకటేశ్వర్లు మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండారు నర్సింహారా వు, షేక్ జానీబాషా, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మహాపడిపూజ

సత్తుపల్లి, నవంబర్19: సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ అయ్యప్పస్వామి మాల ధారణ చేసిన సందర్భంగా బుధవారం సాయంత్రం 6.30 గంటలకు పట్టణ శివారులోని జేవీఆర్ పార్క్ ఎదురుగా ఉన్న శ్రీహరిహరాత్మక అయ్యప్పస్వామి ఆలయంలో మహాపడిపూజ నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

టీజీపీఈఏ ఉమ్మడి జిల్లా కమిటీ ఏకగ్రీవం

హీరాలాల్

ఆనంద్‌కుమార్

మామిళ్లగూడెం, నవంబర్ 19: తెలంగాణ రాష్ట్ర పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మంలో మంగళవారం జరిగిన సమావేశంలో 2024-27 కాలానికి కమిటీని ప్రకటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్రాంచ్ సెక్రెటరీగా కే.హీరాలాల్ ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లా సెక్రెటరీగా వైవీ ఆనంద్‌కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రెటరీగా కే.జీవన్‌కుమార్, అడిషనల్ బ్రాంచ్ సెక్రటరీలుగా టీ.కిరణ్‌కుమార్, ఏ.కోటేశ్వరరావు, పి.కృష్ణారావు, బ్రాంచ్ ట్రెజరర్‌గా పీ.సుబ్బారావు ఎన్నికయ్యారు.

ఫార్మసీలో రామకృష్ణకు డాక్టరేట్



ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 19: జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ నుంచి ఫార్మసీ విభాగంలో కల్లూరుకు చెందిన కావటి రామకృష్ణ డాక్టరేట్ అందుకున్నారు. ప్రొఫెసర్ డాక్టర్ కేవీ రమణమూర్తి పర్యవేక్షణలో 'డెవలప్‌మెంట్ అండ్ ఇన్‌విట్రో అండ్ ఇన్‌ఫైవ్ స్టడీస్ ఆఫ్ నానో పార్టికల్స్ కంటైనింగ్ మిథోట్రెక్సేట్స్ అండ్ టీమోజోలమైడ్' అనే అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ ప్రకటించారు.

వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మం వ్యవసాయం, నవంబర్ 19: నగర వ్యవసాయ మార్కెట్‌లో పరిధిలోని వ్యాపారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మార్కెట్ వ్యాపారుల సంఘం (సీపీఎం అనుభందం) ఆధ్వర్యంలో వ్యాపారులు బండారు వీరబాబు, బజ్జూరి రమణారెడ్డి మార్కెట్ కమిటీ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్‌కు మంగళవారం వినతిపత్రం ఇప్పటి నుంచి ఎగుమతి, దిగుమతి లైసెన్స్‌లను మూడు సంవత్సరాలకు ఒకసారి రెన్యూవల్ చేయాలన్నారు. దీంతో వ్యాపారులకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. యార్డులలో పనిచేసే స్వీపర్లు, హమాలీలు విధిగా డ్రెస్‌కోడ్ పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర మార్కెట్ల మాదిరిగా ఖమ్మం మార్కెట్‌లో రూ.5లకే బోజనం పథకం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యాపారులు సోమవరపు సుధీర్‌కుమార్, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, వెంకటరాములు, అంకతి ప్రసాద్, యాలాద్రి, శ్రీనివాసరావు, పోతురాజు జార్జు తదితరులు పాల్గొన్నారు.

ఫైనాన్స్ బ్యాంకు బాధితురాలు ఆత్మహత్యాయత్నం

ఖమ్మం జిల్లా మధిర మండలం రాయపట్నంలో ఘటన

బాధితురాలి నుంచి వివరాలు సేకరిస్తున్న ఎస్సై సంధ్య

మధిర, నవంబర్ 19 : ఐరిఫ్ ఫైనాన్స్ బ్యాంకు బాధితురాలు ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఖమ్మం జిల్లా మధిర మండలం రాయపట్నం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గుగ్గిళ్లపు వెంకటేశ్వరరావుకు ఐరిఫ్ ఫైనాన్స్ బ్యాంకు ఏజెంట్ సతీశ్ మాయ మాటలు చెప్పడంతో నమ్మి రుణం తీసుకున్నాడు. రెండేళ్లుగా తీసుకున్న రుణానికి కిస్తీలు కడుతున్న వెంకటేశ్వరరావు అనారోగ్యానికి గురికావడం.. కిస్తీలు చెల్లించలేనేమోననే భయంతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన కుమార్తె, బాధితురాలు కేతినేని రాజేశ్వరి ఆరోపించారు. దీంతో తదుపరి కిస్తీలు చెల్లించాలని బ్యాంకు సిబ్బంది రాజేశ్వరిపై ఒత్తిడి పెంచారు. తాను ఒంటరి మహిళనని, తనకు చిన్నబాబు ఉన్నాడని, తన కుటుంబాన్ని పోషించుకోవడమే కష్టంగా ఉందని, రుణానికి, నాకు ఎలాంటి సంబంధం లేదని వారికి మొరపెట్టుకుంది. ఈ క్రమంలో రుణం మీ నాన్న పేరున కాదని, మీ పేర ఉన్నదని బ్యాంకు ఏజెంట్ చెప్పాడు. మీ నాన్నకు ఇన్సూరెన్స్ లేదని, మీకు మాత్రమే ఉన్నదని, మీరు చనిపోతే తప్ప ఇన్సూరెన్స్ కాదని, కిస్తీలు కట్టాల్సిందేనని వేధించడంతో ఆమె సోమవారం బ్యాంకు ఎదుట కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన చేసిన విషయం తెలిసిందే. అయినా రుణం కట్టాల్సిందేనని, చట్టబద్ధంగా మా వద్ద ఆధారాలు ఉన్నాయని బ్యాంకు సిబ్బంది మాట్లాడిన తీరుతో మరింత కలత చెందింది. సీపీఎం పార్టీకి చెందిన ఓ నాయకుడికి వాట్సాప్ ద్వారా వాయిస్ మెసేజ్‌ను ఆమె ఇలా పంపించారు. 'తమకంటూ ఆస్తి ఏమీ లేదు. తాను ఎవరినీ మోసం చేయలేదు. తనను ఐరిఫ్ బ్యాంకు వారు మోసం చేశారు. తన మరణానంతరం తనకున్న ఇల్లును తన బాబుకు వచ్చేటట్లు చూడాలి' అని వేడుకుంటూ వాయిస్ మెసేజ్ పంపించారు. దీంతో సీపీఎం మండల కార్యదర్శి మంద సైదులు స్పందించి.. రాయపట్నంలోని పార్టీ కార్యకర్తలను మంగళవారం ఆమె ఇంటికి వెళ్లాలని సూచించారు. అయితే అప్పటికే ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతుండగా గమనించిన పార్టీ కార్యకర్తలు తలుపులు పగులగొట్టి ఆమెను కిందకు దించి మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్సై ఎన్.సంధ్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి సైదులు మాట్లాడుతూ అగ్రిమెంట్ల కోసం మోసం చేసి నమ్మించిన ఏజెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులు స్పందించి ఫైనాన్స్ బ్యాంకుల ఆగడాలను అరిట్టాలన్నారు. అమాయకులైన బాధితులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, పాపినేని రామనర్సయ్య, తేలప్రోలు రాధాకృష్ణ, పల్లికంటి వెల్సన్ పాల్గొన్నారు.

ఎంపీ రఘురాంరెడ్డిని కలిసిన మధ్యాహ్న భోజన కార్మికులు

సత్తుపల్లి, నవంబర్ 19: మధ్యాహ్న భోజన కార్మికులు ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డిని మంగళవారం ఖమ్మంలో కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎంపీ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై పార్లమెంటర్‌లో ప్రస్తావించి పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్లు యూనియన్ రాష్ట్ర నాయకుడు నిమ్మటూరి రామకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యుడు తెలగారపు రామారావు, మధ్యాహ్న భోజన వర్కర్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రహీమున్నిసా, జరీనా, శ్రీలక్ష్మి, దేవి సత్యావతి, సీత, సక్కుబాయి, రాజ్యలక్ష్మి, రమణ, సీత పాల్గొన్నారు.

పత్తి కొనుగోలులో అవకతవకలకు అవకాశం ఇవ్వొద్దు

ముదిగొండ, నవంబర్ 19: పత్తి కొనుగోళ్లలో అవకతవకలకు అవకాశం ఇవ్వొద్దని తహసీల్దార్ సునీత ఎజ్జెబిత్ అన్నారు. ముదిగొండ శివారులో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధర మేరకే కొనుగోలు జరపాలని అన్నారు. తేమ శాతం, తూకం విషయంలో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అనంతరం జిన్నింగ్ మిల్లు యాజమాన్యంతో మాట్లాడారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ ప్రసన్నకుమార్, సిబ్బంది ఉన్నారు.

జమలాపురంలో నాయీబ్రాహ్మణ వనసమారాధన

ఎర్రుపాలెం, నవంబర్ 19: శ్రీవెంకటేశ్వర నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వైరా పట్టణానికి చెందిన వీర భద్రంగారి మామిడితోటలో వనసమారాధన నిర్వహించారు. తొలుత ఉసిరిచెట్టు వద్ద ప్రత్యేక పూజలు, పొంగళ్లు చేసి కార్తీక దీపాలను మహిళలు వెలిగించారు. జమలాపురం గ్రామ నాయీబ్రాహ్మణ కుటుంబాలన్ని ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు, చిన్నారులు మిమిక్రీ, మ్యూజిక్‌షో, బెలూన్స్ గేమ్, నృత్యాలతో మధ్య సంతోషంగా గడిపారు.

ప్రభుత్వ పాఠశాలకు స్పోర్ట్స్ కిట్ వితరణ

వైరాటౌన్, నవంబర్ 19: గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకంత్ ఆధ్వర్యంలో వైరా గవర్నమెంట్ హైస్కూల్‌లో స్పోర్ట్స్ కిట్‌ను లయన్ మదన్ మోహన్, రేపాల ఆర్థిక సాయంతో అందజేశారు. 8, 9, 10వ తరగతి యూత్ ఎంపవర్‌మెంట్ క్లాస్‌ని మదన్‌మోహన్, లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, డిస్ట్రిక్ట్ జీఎస్‌టీ కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్‌రావు, రావు, వుండ్రు వరలక్ష్మి, పెనుగొండ ఉపేంద్ర, గంగవరపు కిషన్, జాలా పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీలక్ష్మీబాయి జయంతి

కారేపల్లి, నవంబర్ 19: మండలంలోని రేలకాయలపల్లి గిరిజన బాలుర వసతి గృహంలో మంగళవారం స్వాతంత్ర్య సమరయోధురాలు ఝాన్సీలక్ష్మీబాయి, దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. తొలుత వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

పోగొట్టుకున్న బైకు యజమానికి అప్పగింత

ఖమ్మం రూరల్, నవంబర్ 19: ఓ వ్యక్తి పోగొట్టుకున్న ద్విచక్ర వాహనాన్ని తిరిగి అప్పగించిన ఘటన మంగళవారం మండలంలో చోటుచేసకుంది. మూడు రోజుల క్రితం మండలంలోని తీర్థాల గ్రామంలోగల సంగమేశ్వర దేవాలయం వద్ద ఓ బైక్ ఉంటుంది. మూడు రోజుల నుంచి ద్విచక్ర వాహనం అక్కడే ఉండటాన్ని చూసిన గ్రామవాసి బోడ వెంకన్న రూరల్ సీఐ ముష్కారాజ్ దృష్టికి తీసుకవెళ్లారు. దీంతో ఘటన స్థలానికి చేరుకున్న రూరల్ పోలీసులు బైక్ చాయిస్ నెంబర్ ఆధారంగా అడ్రస్ సేకరించి సదరు వ్యక్తికి సమాచారం అందజేశారు. మిర్యాలగూడెం పోలీస్‌స్టేషన్‌లో మూడు రోజుల క్రితం ద్విచక్ర వాహనం పోయిన ఘటనపై కేసు నమోదైనట్లు ధృవీకరించారు. బైక్ యజమాని తీర్థాల రావడంతో గ్రామ వాసి వెంకన్న ఆధ్వర్యంలో తిరిగి బైక్ పోగొట్టుకున్న వ్యక్తికి అప్పగించారు.

పూరిల్లు దగ్ధం

కూసుమంచి,నవంబర్ 19: మండలంలోని రాజుపేట బజార్ గ్రామంలో రెడ్డిబోయిన కృష్ణయ్యకు చెందిన పూరి గుడిసె మంగళవారం దగ్ధమైంది. ఇంట్లో సామను, ధాన్యం, వస్తువులు కాలి బూడిదయ్యాయి. ఇంటో ఎవరూ లేని సమయంలో మంటలు వ్యాపించడంతో విషయం తెలుసుకున్న చుట్టుపక్కల వారు ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేయగా సిబ్బంది వచ్చి మంటలు ఆర్పారు అప్పటికే ఇంట్లో వస్తువులు కాలిపోయాయి. సుమారు రూ.లక్ష ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు.

రోబోటిక్స్‌పై వర్క్‌షాపు

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్19: నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'రోబోటిక్స్-అనుభవపూర్వక అభ్యసనం'పై మంగళవారం వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జాకీరుల్లా మాట్లాడుతూ.. నిత్యజీవితంలో రోబోటిక్స్ పాత్ర, రోబోటిక్ సాంకేతికత మనుషుల జీవితాల్లో పోషిస్తున్న పాత్ర గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంల